ఏను (2:3991) ఏము(3:144)
నేను (3:152) మేము (3:1069)

ద్వితీయా విభక్తి

నను(3:1171) మము(2:6331)
ననున్(4:5049) మమ్ము ను(2:9373)
నన్ను(1:1814)
నన్నును(2:6023)
ననుం(2:6123)

తృతీయాది విభక్త్యంగం

నా(1:100) మా(1:109)

(ii) మధ్యమ పురుష
ప్రథమా విభక్తి

| **ఏకవచనం** | **బహువనం** |
|---|---|
| ఈవు(5:4629) | మీరు(5:4979) |
| నీవు(5:4714) | మీరలు(6:2417) |

ద్వితీయా విభక్తి

| | |
|---|---|
| నిను(6:2500) | మిము(6:6059) |
| నినుఁ(6:2807) | |
| నిన్ను(6:4259) | |
| నిన్నుఁ(6:5709) | |

తృతీయాది విభక్త్యంగం

| | |
|---|---|
| నీ(2:1318) | మీ(3:259) |

ఉభయార్థకం (ఉత్తమ+మధ్యమ పురుషలు)

తృతీయాది విభక్త్యంగం

మన-కు (3:592, 3:602)

(iii) ప్రథమ పురుష

ప్రథమ పురుష సర్వనామాలన్నీ నిర్దేశక సర్వనామాలు. ఇవి నిర్దేశక సర్వనామాలు అన్న ఉపవిభాగం(చూ.3.8.1.3)లో చర్చించబడ్డాయి.

## 3.8.1.2 ఆత్మార్థక సర్వనామాలు (reflexive pronouns)

ప్రథమా విభక్తి

| ఏకవచనం | బహువచనం |
|---|---|
| తా(1:160) | తాముఁ(2:3572) |
| తాను (1:701) | |
| తను(1:4778) | |

ద్వితీయా విభక్తి

| | |
|---|---|
| తనుఁ (1:1311) | తమ్ముఁ(4:5387) |
| తనున్(2:10186) | |

తృతీయాది విభక్త్యంగం

| | |
|---|---|
| తన(6:302) | తమ(6:1037) |

## 3.8.1.3 నిర్దేశక సర్వనామాలు (demonstrative pronouns)

ఏకవచనం

(i) మహద్వాచకాలు

ప్రథమా విభక్తి

| దూరం | సమీపం |
|---|---|

| | |
|---|---|
| వాఁడు(6:1119) | వీఁడు(2:6164) |
| అతఁడు (6:10553) | ఇతఁడు(4:423) |
| అతండు (1:534) | ఇతండు (5:1904) |
| ఆతఁడు(3:2645) | ఈతఁడు (1:5683) |
| ఆతండు (1:423) | ఈతండు (2:2063) |
| ఆయన (2:421) | ఈయన (6:7040) |

ద్వితీయా విభక్తి

| | |
|---|---|
| వానిని (6:10128) | వీనిఁ (5:2961) |
| అతనిన్(1:397) | వీనిన్(5:3829) |
| అతనినిఁ (5:1925) | ఈతని(6:4315) |

తృతీయాది విభక్యంగం

| | |
|---|---|
| వాని(1:241) | వీని(1:4084) |
| అతని(1:4685) | |
| ఆతని (2:7567) | |

(ii) మహతీ వాచకాలు

| | దూరం | సమీపం |
|---|---|---|
| ప్రథమా విభక్తి | అది(1:216) | ఇది(1:528) |
| ద్వితీయా విభక్తి | దాని-(3:2863) | దీని-(3:3591) |
| తృతీయాది విభక్త్యంగం | - | దీనిఁ (3:3590) |

(iii) మహతీతరామహద్వాచకాలు

| | దూరం | సమీపం |
|---|---|---|
| ప్రథమా విభక్తి | అది(1:1023) | ఇది (1:2475) |

| | | |
|---|---|---|
| ద్వితీయా విభక్తి | దానిన్(3:2868) | దీని(3:3548) |
| తృతీయాది విభక్త్యంగం | | |
| | దాని(3:3583) | దీని(3:3590) |

బహువచనం

(i) మహన్మహతీ వాచకాలు

| | | |
|---|---|---|
| ప్రథమా విభక్తి | | |
| | దూరం | సమీపం |
| | వారు (1:4901) | వీరు(1:5118) |
| | వారలు(1:5211) | వీరలు(2:10520) |
| ద్వితీయా విభక్తి | | |
| | వారిని(3:6007) | - |
| తృతీయాది విభక్త్యంగం | వారి(3:6184) | వీరి(4:4437) |

(ii) మహతీతరామహద్వాచకాలు

| | | |
|---|---|---|
| ప్రథమా విభక్తి | దూరం | సమీపం |
| | అవి(1:1913) | ఇవి (4:129) |
| ద్వితీయా విభక్తి | వానిన్(6:1549) | వీనిఁ (6:1971) |
| | వానిఁ(4:3366) | |
| తృతీయాది విభక్త్యంగం | వాని(4:3368) | వీని(4:5284) |

## 3.8.1.4 ప్రశ్నార్థక సర్వనామాలు (interrogative pronouns)

ఏకవచనం

(i) మహద్వాచకం

ప్రథమా విభక్తి

ఎవ్వఁడు (3:1621)
ఎవ్వాఁడు (2:6326)

ద్వితీయా విభక్తి

ఎవ్వనిఁ (3:2457)
ఎవ్వానిఁ (6:4871)

తృతీయాది విభక్త్యంగం

ఎవ్వని (1:1894)
ఎవ్వాని (4:387)

(ii) మహతీ వాచకం

శ్రీరామాయణంలో మహతీ వాచకంలో- ప్రశ్నార్థక సర్వనామ ఏకవచనం పథమా విభక్తిలోనే ప్రయుక్తమైంది. ద్వితీయ, ద్వితీయాది విభక్త్యంగంగా ప్రయుక్తమైన ఉదాహరణలు శ్రీరామాయణంలో లేవు.

ప్రథమా విభక్తి ఎవ్వతె(2:8477, 4:2086)

(iii) మహతీతరామహద్వాచకం

ప్రథమా విభక్తి

శ్రీరామాయణంలో మహతీతరామహద్వాచకాలలో ఏకవచనంలో ప్రథమా విభక్తి రూపాలు మాత్రమే ఉన్నాయి. ద్వితీయాది విభక్తులలో రూపాలు లేవు.

ప్రథమా విభక్తి ఎద్ది(1:610)
ఏది(3:5176)
ఎయ్యది(4:332)

బహువచనం

(i) మహన్మహతీ వాచకం

| | |
|---|---|
| ప్రథమా విభక్తి | ఎవ్వరు(2:1091)<br>ఎవ్వారు (2:10457) |
| ద్వితీయా విభక్తి | ఎవ్వరిన్(3:648) |
| ద్వితీయాది విభక్త్యంగం | ఎవ్వరి (3:3723)<br>ఎవ్వారి(4:1752)<br>ఎవ్వారిఁ (3:5801)<br>ఏవారి(6:1582) |

(ii) మహతీతర అమహద్వాచకం

శ్రీరామాయణంలో మహతీతర అమహద్వాచకం బహువచనంలో ప్రథమా విభక్తి రూపం ఒక్కటే కనిపిస్తోంది.

| | |
|---|---|
| ప్రథమా విభక్తి | ఎవ్వి (4:599)<br>ఎయ్యవి(1:3502) |

## 3.8.1.5 అనిర్దిష్ట సర్వనామాలు (indefinite pronouns)

శ్రీరామాయణం కావ్యంలోని అనిర్దిష్ట సర్వనామాలు(3.8.1.5), సార్వనామిక విశేషణాలు (3.8.2), సార్వనామిక క్రియా విశేషణాలు (3.8.3) అన్న ఉపవిభాగాల వివరణ, రామనరసింహం (1998:195) చేసిన విశ్లేషణ పై ఆధారపడి చేయబడింది.

(i) ఏకవచనం
మహద్వాచకం

ఒకఁడు: "...చందనమిచ్చె నొకఁడు" (1:810)

ఒకండు: "... నీ మయూరి నొకండు-నెత్తుకుపోక" (4:83)

మహతీ వాచకం

ఒకతె: " నొకతె బింబాధరం-బొక యింతి గమిచి" (5:961)

మహతీతరామహద్వాచకం

ఒండు: "...భూ మండలి యొండు"(3:1046)

ఒకటి: "...వినుమింక నొకటి" (3:3212)

## 3.8.2 సార్వనామిక విశేషణాలు (pronominal adjectives)

(i) అగణ్యాలు (mass)

| దూరం (distal) | సమీపం (proximal) | ప్రశ్నార్థం (interrogative) | అనిర్దిష్టం (indefinite) |
|---|---|---|---|
| అంత(5:3925) | ఇంత(6:11012) | ఎంత(6:11839) | కొంత(1:1861) |

(ii) గణ్యాలు (count)

మనుష్య వాచకాలు (human)

| దూరం (distal) | సమీపం (proximal) | ప్రశ్నార్థం (interrogative) | అనిర్దిష్టం (indefinite) |
|---|---|---|---|
| అందఱు(6:7417) | ఇందఱు(2:4785) | ఎందఱు(6:1135) | కొందఱు(6:9112) |

అమనుష్య వాచకాలు (neuter)

| దూరం (distal) | సమీపం (proximal) | ప్రశ్నార్థం (interrogative) | అనిర్దిష్టం (indefinite) |
|---|---|---|---|
| అన్ని(1:5221) | ఇన్ని(6:813) | ఎన్ని(6:8949) | కొన్ని(6:3946) |

(iii) నిర్దేశాత్మకాలు (demonstratives)

| దూరం (distal) | సమీపం (proximal) | ప్రశ్నార్థం (interrogative) | అనిర్దిష్టం (indefinite) |
|---|---|---|---|
| ఆ (6:10579) | ఈ (6:10852) | ఏ (6:9993) | ఒక(6:12130) |

(iv) గుణాత్మకాలు (kind)

| దూరం (distal) | సమీపం (proximal) | ప్రశ్నార్థం (interrogative) | అనిర్దిష్టం (indefinite) |
|---|---|---|---|
| అట్టి(1:241) | ఇట్టి(1:245) | ఎట్టి(3:139) | -* |

* గుణాత్మకాలలో అనిర్దిష్ట రూపం ఉండదు.

## 3.8.3 సార్వనామిక క్రియా విశేషణాలు (pronominal adverbs)

(i) కాలార్థకాలు (temporal)

| దూరం (distal) | సమీపం (proximal) | ప్రశ్నార్థం (interrogative) |
|---|---|---|
| అపుడు(1:101) | ఇపుడు(1:109) | ఎపుడు(4:2749) |
| అప్పుడు(4:3270) | ఇప్పుడు(4:5416) | ఎప్పుడు(5:379) |

(ii) స్థలార్థకాలు (spatial)

| దూరం (distal) | సమీపం (proximal) | ప్రశ్నార్థం (interrogative) |
|---|---|---|
| అచట(5:1295) | ఇచట(5:1435) | ఎచట(3:5577) |

| | | |
|---|---|---|
| అచ్చట(4:5764) | ఇచ్చట(5:11485) | ఎచ్చట(5:1344) |
| అక్కడ(2:8637) | ఇక్కడ(6:8720) | ఎక్కడ(2:1007) |
| అట(6:4896) | ఇందు(6:5134) | ఎందు(6:598) |
| అందు(1:1052) | ఇందు(1:2169) | ఏడ(6:1989) |

(iii) దిశార్థకాలు (directional)

| దూరం (distal) | సమీపం (proximal) | ప్రశ్నార్థం (interrogative) |
|---|---|---|
| అటు(1:5429) | ఇటు(1:5429) | ఎటు(3:5369) |

(iv) విధానార్థకాలు (manner)

| దూరం (distal) | సమీపం (proximal) | ప్రశ్నార్థం (interrogative) |
|---|---|---|
| అట్లు(3:5552) | ఇట్లు(3:5795) | ఎట్లు(4:1772) |
| అటులు(2:1675) | ఇటులు(2:2012) | ఎటులు(4:5735) |
| అట్టులు(5:1280) | ఇట్టులు(5:3813) | ఎట్టులు (5:4931) |

(v) కారణార్థకాలు (reason)

| దూరం (distal) | సమీపం (proximal) | ప్రశ్నార్థం (interrogative) |
|---|---|---|
| అందుకు(6:2909) | ఇందుకు (6:33) | ఎందుకు(4:2211, 12, 13, 14) |

## 3.9 సంఖ్యావాచకాలు (numerals)

సంఖ్యావాచకాలను గణన లేదా ప్రాథమిక సంఖ్యావాచకాలు(cardinals) శ్రేణీ స్థాన సంఖ్యావాచకాలు (ordinals)అని రెండు ముఖ్య తరగతులుగా విభజించవచ్చు. లెక్కించడానికి ఉపయోగపడే ఒకటి, రెండు,...వంటివి ప్రాథమిక సంఖ్యావాచకాలు(cardinals). వీటికి '-అవ, -అది,

'-అగు'(ధాతు నిష్పన్న రూపం) అనే ప్రత్యయాలు చేరి ఏర్పడేవి (ఒకటవ, రెండవ...వంటివి) శ్రేణీ స్థాన సంఖ్యావాచకాలు (ordinals). శ్రీరామాయణంలో '-అవ' ప్రత్యయం రెండు, మూడు అనే సంఖ్యావాచకాలపై చేరిన రూపాలు మాత్రమే ప్రయోగించబడ్డాయి.

రెండవ: "అరుదుగా రెండవ-యంగన సుమతి" (1:3045, 6:1920, 6:8118)

మూఁడవ: "కడచి మూఁడవ నాఁతి-కడజాము నందు" (2:5717)

## 3.9.1 సంఖ్యావాచకాల లింగవచన నిరూపణ

సంఖ్యావాచకాలలో ఏకత్వ బోధక సంఖ్య ఏకవచనం; దీనిపై ఏకత్వ లింగ భోధక ప్రత్యయంచేరి ఏకత్వ బోధక సంఖ్యావాచకం ఏర్పడుతుంది. అలాగే బహువచనంలో బహుత్వ లింగ బోధక సంఖ్యా వాచకాలు ఏర్పడతాయి.

### 3.9.1.1 ఏకత్వ బోధక సంఖ్యావాచకం

ఇది మహన్మహతీతరామహత్ భేదాలతో మూడు విధాలు.

(i) మహద్వాచకం

ఒకఁడు (1:810)
ఒక్కఁడు (4:3928)
ఒకండు (6:7422)
ఒక్కరుఁడు (1:808)

(ii) మహతీ వాచకం

ఒకతె(5:961)
ఒక్కతె(1:3034)
ఒకర్తు(5:2216)

(iii) మహతీతర అమహద్వాచకం

ఒకటి(5:4869)
ఒక్కటి(6:4935)

## 3.9.1.2 బహుత్వ బోధక సంఖ్యావాచకాలు

ఇవి మనుష్యవాచక, అమనుష్యవాచక భేదాలతో రెండు రకాలు. సంఖ్యా మనుష్య వాచకంలో మహన్మహతీ భేదం ఉండదు.

(i) బహుత్వబోధక మనుష్యవాచక సంఖ్యావాచకాలు

ఇద్దరు (6:9327, 6:9327)
ఇర్వురు (6:7756, 6:7769)
ఇరువురు(6:9770, 6:9887)
ముప్వురు (2:5508, 2:5794)
నలుగురు (6:4905)
నల్వురు (4:368, 4:592)

(ii) బహుత్వబోధక అమనుష్యవాచక సంఖ్యావాచకాలు

ఇవి సామాన్య, గుణిత, సంకలన సంఖ్యావాచక భేదాలతో మూడు రకాలు. ఇవి 3.9.2లో చర్చించబడతాయి.

3.9.2 సంఖ్యావాచకాలు :సామాన్య, గుణిత, సంకలన భేదాలు

3.9.2.1 సామాన్య సంఖ్యా వాచకాలు

ఒండు (1:2166, 2:225)
ఒకటి (2:8459, 2:8460)
ఒక్కటి (2:763, 6:4935)
రెండు (6:1311, 6:2235)
మూడు (1:3290, 3:3540)
నాలుగు(6:786, 6:8757)
నాల్గు (6:8757, 6:9235)
ఐదు (3:1100, 4:5563)
అయిదు (6:873)
ఆరు (5:2651)
ఏడు (6:2587)
ఎనిమిది (6:298, 6:10211)

తొమ్మిది (6:12153)
పది (1:1444, 1:1465)
నూఱు (6:299, 6:7812)

3.9.2.2 గుణిత సంఖ్యావాచకాలు

(2x10)=(ఇరుxపది)=ఇరువది (6:2233)
(3x10)=(మూడుxపది)=ముప్పది (6:12257)
(4x10)=(నాలుగుxపది)=నలుపది=నలువది (6:7302)
(5x10)=(అయిదుxపది)=ఏబది (6:301)
(6x10)=(ఆరుxపది)=అరుపది=అరువది (1:3046)
(7x10)=(ఏడుxపది)=డెబ్బది (1:466)
(7x100)=(ఏడుxనూఱు)=ఏడు నూఱులు (6:299)
(8x1000)=(ఎనిమిదిxవేయి)=ఎనిమిదివేలు (6:298)
(9x1000)=(తొమ్మిదిxవేయి)=తొమ్మిది వేలు (6:12153)
(10x1000)=(పదిxవేయి)=పదివేలు (1:1948)
(100x1000)=(నూఱుxవేయి)=నూఱువేలు (6:1948)

3.9.2.3 సంకలన సంఖ్యావాచకాలు

(10+2)=(పది+రెండు)=పంౘ్రెండు (1:842, 6:9101)
(10+4)=(పది+నాలుగు)=పదునాలుగు (6:4230, 6:10355)
(10+6)=(పది+ఆఱు)=పదియాఱు (5:2651)
(4x10+5)=(నాలుగుxపది+అయిదు)=నల్వదియైదు (6:9106)
(2x10+1)=(రెండుxపది+ఒకటి)=ఇరువది ఒకటి (6:2233)
(2x10+2)=(రెండుxపది+రెండు)=ఇరువది రెండు(6:2235)

# 3.10 సమాస నిర్మాణం (Formation of Compounds)

## 3.10.0 సమాస నిర్వచనం-చర్చ

కేతన సమాసాన్ని;

"మొదలి పదంబు విభక్తులఁ బుచ్చి మీఁది
పదంబులతోడ సమ్యక్సం సక్తంబులగుటం జేసి
సమాసంబులయ్యె" (ఆం. భా. భూ.) అని నిర్వచించాడు.

చిన్నయ సూరి;

"సమర్థంబు లగుపదంబు లేకపదం బగుట సమాసంబు" (బాలవ్యా. సమాస.:1) అని సమాసాన్ని నిర్వచించాడు. ఈ సూత్రానికే "పృథగ్భూతంబులగు నర్థంబుల కేకార్థీ భావంబు సామర్థ్యంబు. పృథక్ప్రసిద్ధార్థంబు లగు పదంబుల కేకార్థంబునందు వృత్తి సామర్థ్యము" అని రాసిన వృత్తి వచనంలో "సామర్థ్య" చర్చకూడా కనిపిస్తుంది.

వ్యపేక్ష, ఏకార్థీ భావ భేదాలతో "సామర్థ్యం" రెండు రకాలు. ("సామర్థ్యం ద్వివిధం. వ్యపేక్షా రూపం, ఏకార్థీ భావరూపం చ. ఆకాంక్షాదివశాత్ పదానాం పరస్పర సంబంధో వ్యపేక్షా. తద్రూపం సామర్థ్యం వాక్య ఏవ భవతి. ప్ర పృథగుపస్థితి విషయత్వ మేకార్థీ భావత్వం (ఏకార్థో భావ రూపం) సామర్థ్యం. (చూ. సిద్ధాంత కౌముదీ సమాస. 1981:501)) వ్యపేక్షా సామర్థ్యం వాక్యంలో ఉంటుంది. 'స్వార్థ పర్యవసితాలైన పదాలకి "ఆకాంక్ష" మొదలైన వాటి వల్ల కలిగే పరస్పరాన్వయ'మే వ్యపేక్షా సామర్థ్యం. (చూ. సూర్య. రా. ని. ఆరవ సంపుటం. 1998:562) ఏకార్థీ భావ సామర్థ్యం సమాసాల్లో ఉంటుంది. వేర్వేరుగా ప్రసిద్ధార్థాలు కలిగిన పదాలు కలిసి ఏకార్థంలో వర్తించటం ఏకార్థీ భావ సామర్థ్యం.

ప్రౌఢ వ్యాకర్త ఇచ్చిన సమాస నిర్వచనం లుక్సమాసానికి సరిపడుతుంది. దీన్ని వృత్తి వచనంలో ప్రౌఢ వ్యాకర్త స్పష్టపరిచాడు. ("సమాస మనగా సంయోగ దశయందుఁ గలిగెడు విభక్తి లోపాత్మక పద స్వరూప సంగ్రహము" "ఇది లుక్సమాస విషయము" (చూ. ప్రౌఢవ్యా. సమాస.:1)) రెండు పదాలు కూడి సంగ్రహ రూపం ఏర్పడేపుడు విభక్తిలోపాదులు కలగటం/కలగకపోవటం అనే నిర్మాణాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రౌఢవ్యాకర్త సమాసాలని (1) లుక్సమాసాలు,